News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 01 | సంచిక :319 | ఖమ్మం | శుక్రవారం,డిసెంబర్ 29, 2023 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# 10 సీట్లు.. 35 శాతం ఓట్లు లోక్‌సభ ఎన్నికల్లో మన లక్ష్యమిది..

- బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి అమిత్ షా నిర్దేశం
- ప్రతి లోక్‌సభ నియోజకవర్గం కీలకమే
- 3-4 స్థానాలు ఓ యూనిట్‌గా బస్సుయాత్రలు
- నాయకులంతా సమన్వయంతో పనిచేయాలి
- ప్రతి స్థానానికి ముగ్గురు ఆశావహులతో
- వారం రోజుల్లో జాబితాను పంపించండి
- జనవరిలోనే మెజారిటీ అభ్యర్థుల ఖరారు
- కాంగ్రెస్ పార్టీది అసలైన విజయం కాదు
- బీఆర్ఎసపై వ్యతిరేకతతోనే గెలిచింది
- బీజేపీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో షా



సీకే న్యూస్ హైదరాబాద్ : వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కనీసం 10 సీట్లు, 35 శాతం ఓట్లు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి ఆ పార్టీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. 'పది ఎంపీ సీట్లు గెలుచుకుందామా.. లేదా? మోదీని మూడోసారి ప్రధాని చేద్దామా.. లేదా? కుటుంబ పార్టీల అంతు చూద్దామా.. లేదా?' అని పార్టీ శ్రేణులను ప్రశ్నించిన ఆయన వారి చేత 'చేద్దాం.. చేద్దాం..' అంటూ మద్దతుగా నినాదాలు చేయించారు. రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో గురువారం జరిగిన బీజేపీ రాష్ట్రస్థాయి నేతల విస్తృత సమావేశంలో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత శంషాబాద్ నొవాటెల్ హోటల్‌లో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. లోక్‌సభ ఎన్నికలకు పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేయడానికి దిశా నిర్దేశం చేశారు. 'తెలంగాణలో మొత్తం 17 ఎంపీ స్థానాల్లోనూ పోటీ పడదాం. 2018లో మనకు ఒక ఎమ్మెల్యే ఉంటే ఇప్పుడు 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అప్పుడు 6 శాతం ఓట్లు సాధిస్తే ఇప్పుడు 14 శాతం సాధించాం. 2019లో నాలుగు ఎంపీ సీట్లు గెలుచుకుని 20 శాతం ఓటు బ్యాంకు సాధించాం. ఈ లెక్కన ఇప్పుడు 35 శాతం ఓట్లు సాధించి 10 మంది ఎంపీలు ఉండాలి. ఇందుకోసం కలిసికట్టుగా పనిచేద్దామ'ని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మునిగిపోయిన నావ.. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో వికసించేది కమలమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీది అసలైన విజయం కాదని, కేసీఆర్ ప్రభుత్వంపై వ్యక్తమైన వ్యతిరేకత కాంగ్రెసకు లాభించిందని వ్యాఖ్యానించారు. 'కేసీఆర్ కుటుంబ పాలనతో, కేటీఆర్, కవిత, హరీశ్‌రావుల వైఖరితో

వివరాలు 2లో..



# అధికారంలోకి రాగానే కులగణన

## పలు రంగాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగు ప్రాతినిధ్యం లేదు

- కులగణనతో ఈ అన్యాయాన్ని సవరిస్తాం
- పేదరికం తప్ప మరో కులం లేదనే ప్రధాని మోదీ..
- బీసీనని ఎందుకు చెప్పుకొంటున్నారు?
- స్వాతంత్ర్యానికి ముందు మహిళలు, దళితులకు హక్కుల్లేవ్
- దేశాన్ని మళ్లీ ఆ రోజులకు తీసుకెళ్లాలన్నదే బీజేపీ వ్యూహం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ధ్వజం

సీకే న్యూస్ హైదరాబాద్ : దేశంలోని పలు రంగాల్లో బీసీలు, దళితులు, గిరిజనులకు తగిన ప్రాతినిధ్యం లేదని, కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే కులగణన నిర్వహించి.. ఈ అన్యాయాన్ని సరిదిద్దుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారు. గత పదేళ్లలో మోదీ

వివరాలు 2లో..

# జన జాతర.. ఆరు గ్యారెంటీలకు వెల్లువలా దరఖాస్తులు

- పండుగలా ప్రజాపాలన
- వెల్లువలా దరఖాస్తులు
- పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- ఆరు గ్యారెంటీలకే అప్లికేషన్లు
- పింఛన్ లబ్ధిదారులు అర్జీలు పెట్టొద్దని క్లారిటీ
- వార్డుల్లో ఉచితంగా ఫారాల పంపిణీ



సీకే న్యూస్ హైదరాబాద్ :ఆరు గ్యారెంటీల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తోంది. దరఖాస్తులు చేసుకునేందుకు రాజధాని నుంచి భారీగా జనం గ్రామాలకు తరలివెళు_న్నారు. దీంతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు రద్దీగా మారాయి. గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచే పంచాయతీ కార్యాలయాల వద్ద బారులు తీరారు. మున్సిపాలిటీల్లోని వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలకు జనం జాతరలా తరలివస్తున్నారు.వంద దరఖాస్తులు తీసుకునేందుకు

వివరాలు 2లో..

# ప్రముఖ సినీ నటుడు విజయకాంత్ కన్నుమూత

- చెన్నైలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- ఆయన వయసు 71 సంవత్సరాలు
- ఉదయం ఆయనకు కరోనా నిర్ధారణ అయిన వైనం

వివరాలు 2లో..



# తెలంగాణలో ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు



- ఫిబ్రవరి 1 నుంచి 15వ తేదీ వరకు ప్రాక్టికల్స్
- ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు థీరీ పరీక్షలు
- రెండు సెషన్లలో ప్రాక్టికల్స్ ఉంటాయన్న ఇంటర్ బోర్డు

వివరాలు 2లో..

# భారత జర్నలిస్టుల ఫోన్లలో పెగాసస్ నిఘా సాఫ్ట్ వేర్ నిజమే...

## సంచలన వాస్తవాలు వెల్లడించిన ఆమ్నెస్టీ

- భారత్ లో విపక్ష నేతలు, జర్నలిస్టుల ఫోన్లలో పెగాసస్ ఉందన్న ఆపిల్
- పెగాసస్ అంశంపై కేంద్రంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన విపక్షాలు
- తమ ఫోన్లను ఆమ్నెస్టీకి అప్పగించిన 'ది వైర్' పత్రిక ఎడిటర్, మరో జర్నలిస్టు
- ఆ ఫోన్లను తమ ల్యాబ్ లో పరీక్షించిన ఆమ్నెస్టీ



సీకే న్యూస్ హైదరాబాద్ :భారత్ లో విపక్ష నేతలు, పాత్రికేయుల ఫోన్లలో పెగాసస్ నిఘా సాఫ్ట్ వేర్ ఉందంటూ కొన్ని నెలల కిందట ఆపిల్ సంస్థ తమ వినియోగదారులకు అలర్ట్ మెసేజ్ పంపిన సంగతి తెలిసిందే. దాంతో విపక్షాలు పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని తూర్పారబట్టాయి. పెగాసస్ అంశంపై ఉభయ సభలు దద్దరిల్లాయి. తాజాగా, ఇదే అంశంపై ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ సంచలన వాస్తవాలు వెల్లడించింది. భారత జర్నలిస్టుల ఫోన్లలో పెగాసస్ నిఘా సాఫ్ట్ వేర్ ఉందన్న విషయం

వివరాలు 2లో..

# మనీలాండరింగ్ కేసు ఛార్జిషీటులో ప్రియాంక గాంధీ పేరు



- అమీన్‌పూర్ భూముల కొనుగోలు చేసిన రాబర్ట్ వాద్రా
- కొన్నేళ్ల తర్వాత అమ్మిన వ్యక్తికే భూముల విక్రయం
- ఈ లావాదేవీల్లో ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నాయని ఈడీ ఆరోపణ

వివరాలు 2లో..

# అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవానికి నన్ను పిలవలేదు

- జనవరి 22న అయోధ్యలో విగ్రహ ప్రతిష్ట
- మోదీ సహా హాజరుకానున్న 6 వేల మంది ప్రముఖులు
- ఆహ్వానం అందితే అయోధ్యకు వెళ్లే విషయంపై ఆలోచిస్తానన్న పవార్



సీకే న్యూస్ హైదరాబాద్ :ఉత్తరప్రదేశ్ లోని అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. జనవరి 22న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరం గ వైభవంగా జరగనుంది. ఈ వేడుకకు హాజరు కావాలని కోరుతూ శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు వివిధ రంగాల ప్రముఖులకు ఆహ్వానాలు పంపుతోంది. ప్రధాని మోదీ సహా 6 వేల మంది అతిథులు విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొననున్నారు. కీలక రాజకీయ నాయకులతో పాటు బౌద్ధ మతగురువు దలైలామా,

వివరాలు 2లో..

# అధికారంలోకి రాగానే కులగణన

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా అనేక మంది పేదరికంలోకి నెట్టివేయబడ్డారని, దేశ చరిత్రలోనే ఎన్నడూ లేనంతటి స్థాయిలో నిరుద్యోగం ప్రబలుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో రూపొందించిన ప్రణాళికల వల్ల రైతులు, మహిళలు, యువత.. హరిత, క్షీర, ఐటీ విప్లవాలను సృష్టించారని పేర్కొన్నారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ.. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో గురువారం 'హై తయ్యార్ హమ్' (మేం సిద్ధంగా ఉన్నాం) అనే పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు రాహుల్ తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ.. 'గతంలో నరేంద్రమోదీ తనను తాను బీసీనని చెప్పుకొనేవారు. కానీ, నేను కులగణన డిమాండ్‌ను లేవనెత్తిన తర్వాత.. దేశంలో పేదరికం తప్ప మరో కులం లేదని చెప్పటం మొదలుపెట్టారు. అలాగైతే, మిమ్మల్ని మీరు బీసీనని ఇప్పటికీ ఎందుకు చెప్పుకొంటున్నారు' అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని ప్రకటించారు. రాజకీయ అధికారం కోసం జరిగే యుద్ధంలో సిద్ధాంతాలే పునాదిగా ఉంటాయని, దేశంలోని సాధారణ ప్రజలకు రాజకీయ అధికారాన్ని అప్పగించటమే కాంగ్రెస్ లక్ష్యమని చెప్పారు. బీజేపీది రాజులు, మహారాజుల సిద్ధాంతామని, ఆదేశాలివ్వటమేగానీ ఎవరి మాటా వినరని విమర్శించారు. కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి వెళ్లిన ఓ ఎంపీ ఇటీవల తనతో మాట్లాడుతూ.. బీజేపీలో నాయకులను, కార్యకర్తలను బానిసల్లాగా చూస్తున్నారని చెప్పారని, ఇప్పటికీ తన హృదయం కాంగ్రెసతోనే ముడివడి ఉన్నట్లు తెలిపారన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో దళితులకు, మహిళలకు ఎటువంటి హక్కులు ఉండేవి కావని.. బీజేపీ భారతదేశాన్ని తిరిగి ఆ స్థితికి తీసుకెళ్లాలని చూస్తోందని ఆరోపించారు. గాంధీ, అంబేద్కర్, నెహ్రూ వంటి నేతల సమష్టి కృషితో ప్రజలకు రాజ్యాంగం ద్వారా హక్కులు లభించాయని, వాటిని రద్దు చేయాలన్నదే బీజేపీ, ఆర్ఎసఎస్ ఆలోచన అని దుయ్యబట్టారు. అనేక దశాబ్దాలపాటు బీజేపీ, ఆర్ఎసఎసకు చెందిన వాళ్లు జాతీయజెండాకు గౌరవ వందనం కూడా చేసే వారు కాదన్నారు. దేశంలోని అన్ని ప్రజాస్వామ్య సంస్థలను బీజేపీ హస్తగతం చేసుకున్నదని రాహుల్‌గాంధీ ఆరోపించారు.

**నాగ్‌పూర్.. రెండు తాత్విక దృక్పథాలు**

ఖర్గే స్థానిక మరాఠీ భాషలో ప్రసంగిస్తూ.. నాగ్‌పూర్ రెండు తాత్విక దృక్పథాలకు ప్రాతినిధ్యం వహిస్తుందని, ఒకటి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రగతిశీల సిద్ధాంతం కాగా, మరొకటి దేశాన్ని నాశనం చేస్తున్న ఆర్ఎసఎస్ సిద్ధాంతమన్నారు. లక్షలాదిమంది తన అనుచరులతో అంబేద్కర్ బౌద్ధంలోకి మారింది నాగ్‌పూర్‌లోనే కాగా, బీజేపీ మాతృసంస్థ ఆర్ఎసఎస్ ప్రధాన కార్యాలయం ఉండేది కూడా నాగ్‌పూర్‌లోనే కావటం గమనార్హం. బీజేపీ, ఆర్ఎసఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్యం అంతమవుతుందని ఖర్గే హెచ్చరించారు. 'సామాజిక న్యాయానికి, సమానత్వానికి ప్రధాని మోదీ వ్యతిరేకం. దేశంలో ప్రజాస్వామ్యం తీవ్ర ముప్పును ఎదుర్కొంటోంది. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఎన్నడూ లేనంత పెరిగాయి. ప్రభుత్వ రంగంలో 30 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నా కూడా వాటిని నింపితే బీసీలను తీసుకోవాల్సి వస్తుందని భర్తీ చేయటం లేదు' అని ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. మోదీ పాలనలో పేదలు మరింత పేదలుగా, ధనవంతులు మరింత సంపన్నులుగా మారుతున్నారని తప్పుబట్టారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. పేదలు, మహిళల అభ్యున్నతి కోసం న్యాయ్ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పేద కుటుంబాలకు నెలకు రూ.6 వేల చొప్పున ఆర్థికసాయం చేస్తామని 2019లో న్యాయ్ పేరిట కాంగ్రెస్ హామీనిచ్చింది. దానినే ఖర్గే తాజాగా పునరుద్ఘాటించారు. మహిళలపై దారుణమైన అరాచకాలు జరిగిన మణిపూర్‌కు వెళ్లని మోదీ.. సూరత్‌లో మాత్రం డైమండ్ కంపెనీల భవనాన్ని ప్రారంభించటానికి వెళ్తారని ఖర్గే విమర్శించారు. పార్లమెంటును కూడా ఆయన ఎంతమాత్రం గౌరవించరని, లోక్‌సభలో చొరబాటుకు కారణమైన ఇద్దరు యువకులకు ఎంట్రీపాస్ ఇచ్చిన బీజేపీ ఎంపీని కాపాడటానికి మొత్తం 146 మంది ప్రతిపక్ష ఎంపీలను పార్లమెంటు నుంచి సస్పెండ్ చేశారని ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. దేశం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పక్కనపెట్టి, ఇప్పుడు బీజేపీ దేవుడి జపం చేస్తోందని అయోధ్య రామాలయ ప్రారంభోత్సవాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇండియా కూటమి ఐక్యంగా ఉంటే తన పని అయిపోయినట్టేనని బీజేపీ గ్రహించిందని, అందుకే ఇండియా కూటమిలో విభేదాలు తెచ్చేందుకు కుట్రలు పన్నుతోందని వెల్లడించారు. దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించటానికి ఇండియా కూటమికి మద్దతివ్వాలని ప్రజలకు ఖర్గే పిలుపునిచ్చారు. కర్ణాటక, తెలంగాణల్లో కాంగ్రెస్ విజయాలు పార్టీకి నైతికంగా ఉత్సాహాన్ని ఇచ్చాయని, ఇతర రాష్ట్రాల్లో ఓటమితో అధైర్యపడవద్దని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. నాగ్‌పూర్ సభకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల సీఎంలు, మాజీ విద్యార్థి నేత కన్హయ్య కుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, కీలకనేత ప్రియాంకాగాంధీ హాజరు కాలేదు.

# 10 సీట్లు.. 35 శాతం ఓట్లు లోక్‌సభ ఎన్నికల్లో మన లక్ష్యమిది..

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ ప్రజలు విసుగెత్తారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ సంపదను దోచుకుంది. అంతేకాదు ముస్లిం ఓట్ల కోసం కేసీఆర్ సంతుష్టీకరణ విధానాలు అవలంబించారు. అందుకే ఆయన్ను రాష్ట్ర ప్రజలు ఫాంహౌసకు పంపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. అది కూడా కుటుంబ పార్టీనే. ముస్లిం సంతుష్టీకరణ విధానంలో కేసీఆర్ కంటే కాంగ్రెసే ఒక అడుగు ముందుంటుంద'ని అమిత్ షా విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం గత పదేళ్లలో కోట్ల రూపాయలు నిధులు ఇచ్చిందని, అందులోనూ కేసీఆర్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. కుటుంబ పాలన, అవినీతి, ముస్లిం సంతుష్టీకరణకు వ్యతిరేకంగా పోరాడేది బీజేపీ మాత్రమేనన్నారు. బీసీలకు అండగా ఉన్నది బీజేపీ మాత్రమేనంటూ తెలంగాణలో బీసీ అభ్యర్థిని సీఎం చేస్తామని ప్రకటించిందని గుర్తుచేశారు. మాదిగలకు న్యాయం చేసేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీజేపీ హామీ ఇస్తే అమలు చేసి చూపిస్తుందన్నారు. దేశ ప్రజలు ప్రధాని మోదీవైపే ఉన్నారని, ఆయనను మరోసారి ప్రధానిగా కోరుకుంటున్నారన్నారు.

**ప్రతి లోక్‌సభ స్థానం కీలకమే**

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గాన్ని కీలకంగా భావించి పనిచేయాలని అమిత్ షా నొవాటెల్‌లో ముఖ్య నేతల సమావేశంలో సూచించారు. మూడు లేదా నాలుగు లోక్‌సభ స్థానాలను ఒక యూనిట్‌గా తీసుకుని బస్సు యాత్రలు నిర్వహించాలని, వీటిలో పార్టీ ముఖ్య నేతలంతా భాగస్వాములు అయ్యేలా చూసుకోవాలన్నారు. కనీసం 10 స్థానాలు గెలవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని, మిగతా చోట్ల కూడా గట్టి పోటీ ఇచ్చేలా పనిచేయాలన్నారు. 'రిజర్వుడు నియోజకవర్గాలను కూడా ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. గెలిచే సీటు.. ఓడిపోయే సీటు అని చూడకూడదు. ప్రతీ నియోజకవర్గం మనకు కీలకమే. మోదీ హవా ఉంది. దానిని మనం సద్వినియోగం చేసుకోవాల'ని అమిత్ షా చెప్పారు. జనవరి రెండో వారంలో మెజారిటీ అభ్యర్థులతో తొలి జాబితా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్‌కు సూచించారు. ఇందుకు అనుగుణంగా ప్రతీ నియోజకవర్గం నుంచి ముగ్గురు ఆశావహుల జాబితాను వారం రోజుల్లో అందించాలని చెప్పారు. సిటింగ్ ఎంపీలకు ఈ సందర్భంగా అమిత్ షా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి, బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాశ్ జావడేకర్, జాతీయ కార్యవర్గసభ్యులు ఈటల రాజేందర్ హాజరయ్యారు. సుమారు గంట పాటు కొనసాగిన భేటీలో గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కొద్దిసేపు సమీక్షించిన అమిత్ షా, ఎక్కువగా లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతపైనే దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ రెండో స్థానంలో నిలిచిన 19 నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం మరింత పెంచుకునేందుకు కృషి చేయాలని సూచించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎసలకు మనం దూరంగా ఉన్నామని ఇప్పటికే చెప్పాం. అయితే ఈ విషయాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో మీరు సమర్థంగా తీసుకెళ్లలేకపోయార'ని నాయకులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

**నేను మనసు విప్పి మాట్లాడుతున్నా..**

సమన్వయంతో పనిచేసుకుపోవాలని అమిత్ షా బీజేపీ రాష్ట్ర ముఖ్యులకు మరోసారి సూచించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఢిల్లీలో జరిగిన సమావేశంలో కూడా ఆయన ఇదే సూచన చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, చేరికల కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్ మధ్య విభేదాలు కొనసాగుతున్నట్లు ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమిత్ షా తనదైన శైలిలో ముఖ్య నేతల సమావేశంలో స్పందించినట్లు సమాచారం. 'నేను మీతో మనసు విప్పి మాట్లాడుతున్నా.. మీరూ అలాగే మాట్లాడండి' అని సూచించారు. దీంతో సమావేశంలో పాల్గొన్న ఒకరిద్దరు ముఖ్య నేతలు 'సబ్ ఠీక్ ఛల్ రహా హై సర్' అని బదులిచ్చారు.

**భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న షా**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ సీతారామ లక్ష్మణులు, హనుమంతుడి బొమ్మ ఉన్న వెండి పళ్లెం బహూకరించారు. కాగా, సోనియా, రాహుల్, ప్రియాంకా గాంధీల్లో ఎవరు బరిలో నిలిచినా వారిపై గెలుపు బీజేపీదేనని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కే లక్ష్మణ్ అన్నారు. గురువారం ఆయన కొంగరకలాన్‌లో మీడియాతో మాట్లాడారు. సోనియా గాంధీని మెదక్‌లో బరిలో దింపే యోచనలో కాంగ్రెస్ పార్టీ ఉందన్న నేపథ్యంలో బీజేపీ నుంచి జాతీయ నేతలు ఎవరు ఉండబోతున్నారని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు.

## మనీలాండరింగ్ కేసు ఛార్జిషీటులో ప్రియాంక గాంధీ పేరు

ఎన్నారై వ్యాపారవేత్త సీపీ థంపి, బ్రిటన్ జాతీయుడు సుమిత్ చద్దాపై నమోదైన మనీలాండరింగ్ కేసులో భాగంగా దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీ, ఆమె భర్త రాబర్ట్ వాద్రా పేర్లను ఈడీ చేర్చింది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే..రాబర్ట్ వాద్రా 2006లో ఫరీదాబాద్‌లోని అమీన్‌పూర్‌లో రియల్ ఎస్టేట్ ఏజెంట్ హెచ్ఎల్ పహ్వా ద్వారా 40 ఎకరాల భూమిని కొనుగోలు చేసి 2010లో తిరిగి ఆయనకే దానిని విక్రయించారు. అలాగే, అదే ఏడాది అదే గ్రామంలో ఓ ఇంటిని కొనుగోలు చేసి 2010లో తిరిగి దానిని పహ్వాకే అమ్మేశారు. ఈ భూముల క్రయవిక్రయాలు ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నాయని, అవసరమైన నిధులు థంపి, సుమిత్ చద్దా ద్వార వచ్చినట్టు ఈడీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే చార్జ్‌షీట్‌లో వారి పేర్లు చేర్చింది.

## అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవానికి నన్ను పిలవలేదు

- మొదటి పేజి తరువాయి

పారిశ్రామిక దిగ్గజం ముఖేశ్ అంబానీ, పలువురు సినీ సెలబ్రిటీలు, క్రీడాకారులు హాజరుకానున్నారు. మరోవైపు, తనకు ఆహ్వానం అందలేదని ఎన్సీపీ అధినేత శరద్ పవార్ తెలిపారు. ఆహ్వానం అందితే అయోధ్యకు వెళ్లే విషయంపై ఆలోచిస్తానని చెప్పారు. రామ మందిరాన్ని బీజేపీ రాజకీయాలకు వాడుకుంటోందో? లేదో? చెప్పడం కష్టమని వ్యాఖ్యానించారు.

## భారత జర్నలిస్టుల ఫోన్లలో పెగాసస్ నిఘా సాఫ్ట్ వేర్ నిజమే...

- మొదటి పేజి తరువాయి

నిజమేనని స్పష్టం చేసింది. ఇద్దరు భారత పాత్రికేయుల ఫోన్లలో ఈ నిఘా సాఫ్ట్ వేర్ ను గుర్తించామని ఆమ్నెస్టీ పేర్కొంది. ఆపిల్ సంస్థ నుంచి అలర్ట్ వచ్చిన అనంతరం 'ది వైర్' పత్రిక సంపాదకుడు సిద్ధార్థ్ వరదరాజన్, మరో జర్నలిస్టు తమ ఫోన్లలో పెగాసస్ ఉందో లేదో తెలుసుకోవడానికి తమ ఫోన్లను ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో నడిచే సైబర్ ల్యాబ్ కు అందించారు. ఆ రెండు ఫోన్లను తమ ల్యాబ్ లో పరీక్షించామని, వాటిలో పెగాసస్ సాఫ్ట్ వేర్ ఉన్నట్టు తేలిందని తాజాగా ఆమ్నెస్టీ వివరించింది. గుట్టుచప్పుడు కాకుండా ఫోన్లలోని సమాచారాన్ని సేకరించే సాఫ్ట్ వేర్ గా పెగాసస్ కు పేరుంది. సాధారణ పరిస్థితుల్లో ఈ సాఫ్ట్ వేర్ తమ ఫోన్లలో ఉన్న విషయాన్ని ఎవరూ గుర్తించలేరు.

ఈ స్పై సాఫ్ట్ వేర్ ను ఇజ్రాయెల్ కు చెందిన ఎస్ఎస్ఓ గ్రూప్ అభివృద్ధి చేసింది. అయితే, ఈ సాఫ్ట్ వేర్ ను కేవలం దేశాల ప్రభుత్వాలకు మాత్రమే విక్రయిస్తారు. భారత నిఘా సంస్థ కూడా ఎస్ఎస్ఓ గ్రూప్ నుంచి 2017లో కొన్ని నిఘా ఉత్పత్తులను కొనుగోలు చేసిన విషయం వెల్లడైంది.

## తెలంగాణలో ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు

ఇంటర్ బోర్డు గురువారం ఇంటర్మీడియేట్ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. తెలంగాణలో ఇంటర్మీడియేట్ పరీక్షలు ఫిబ్రవరి 28వ తేదీ నుంచి మార్చి 19వ తేదీ వరకు జరగనున్నాయి. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు... జనరల్ మరియు వొకేషనల్ కోర్సులు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నారు. రెండో శనివారం, ఆదివారాల్లో ఈ పరీక్షలు జరుగుతాయని ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. రెండు సెషన్లలో ప్రాక్టికల్స్ జరుగుతాయని... ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు ఉంటాయని వెల్లడించారు. ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష ఫిబ్రవరి 16వ తేదీన ఉంటుందని వెల్లడించారు.

## జన జాతర.. ఆరు గ్యారెంటీలకు వెల్లువలా దరఖాస్తులు

- మొదటి పేజి తరువాయి

వీలుగా ఒక్కో కౌంటర్ ఏర్పాటు చేశారు. అయితే భారీ సంఖ్యలో జనం తరలివస్తుండటంతో అప్లికేషన్ ఫారాలు చాలడం లేదు. ఇదే అదనుగా జిరాక్స్ సెంటర్ల యజమానులు ఒక్కో దరఖాస్తు ఫారాన్ని 20 నుంచి 30 రూపాయలకు విక్రయిస్తున్నారు. ప్రజలకు ఉచితంగా ఫారాలు అందిస్తామని ఎట్టి పరిస్థితిలోనూ కొనుగోలు చేయవద్దని అధికారులు క్లారిటీ ఇస్తున్నారు. అప్లికేషన్ తో పాటు అటాచ్ చేసే జిరాక్స్ కాపీల కోసం జనం పరుగులు తీస్తున్నారు. దీంతో జిరాక్స్ కేంద్రాల వద్ద రద్దీ పెరిగింది. ఇదే అదనుగా ఒక్కో ప్రింటవుట్ కు రూ. 30 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్టు ప్రజలు ఆరోపిస్తున్నారు. పింఛన్ లబ్ధిదారులు దరఖాస్తు పెట్టొద్దు ఇప్పికే ఆసరా పింఛన్ పొందుతున్నవారెవరూ మళ్లీ దరఖాస్తు పెట్టాల్సిన అవసరం లేదని అధికారులు క్లారిటీ ఇచ్చారు. కొత్తగా చేయూత పింఛన్ కోసం మాత్రం దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తు ఫారాలను ఉచితంగా పంపిణీ చేస్తామని, బయట కొనుగోలు చేయవద్దని సూచిస్తున్నారు. 8 రోజుల్లో ఎప్పుడైనా ఇవ్వొచ్చు గ్రామసభ జరిగిన రోజు మిస్సయిన వారు పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను ఇవాల్టి నుంచి జనవరి 6వ తేదీలోపు ఎప్పుడైనా దరఖాస్తులు ఇవ్వవచ్చని, మిస్సవుతామని ఆందోళన చెందవద్దని అధికారులు చెబుతున్నారు.

## ప్రముఖ సినీ నటుడు విజయకాంత్ కన్నుమూత

తమిళ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, డీఎండీకే పార్టీ అధినేత విజయకాంత్ కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 71 సంవత్సరాలు. ఆయన మరణ వార్తతో అభిమానులు, పార్టీ కార్యకర్తలు షాక్ కు గురవుతున్నారు. సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నారు. జ్వరం, శ్వాస సంబంధిత సమస్యలు, దగ్గు తదితర సమస్యలతో గత నెలలో ఆయన ఆసుపత్రిలో చేరారు. ఆ సమయంలోనే ఆయన చనిపోయారనే వార్తలు వచ్చాయి. అయితే, ఆయన కోలుకుని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. అయితే కదలలేని స్థితిలో, చాలా బలహీనంగా కనిపించారు. తాజాగా మళ్లీ అనారోగ్య సమస్యలు తలెత్తడంతో మళ్లీ ఆసుపత్రిలో చేర్పించారు. అయనకు కరోనా సోకినట్టు ఈ ఉదయం వైద్య పరీక్షల్లో నిర్ధరాణ అయింది. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆయనను వెంటిలేటర్ పై ఉంచి, చికిత్సను కొనసాగించారు. అయితే, వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. పరిస్థితి విషమించి కన్నుమూశారు.

# ప్రజాపాలన ద్వారా ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి కుటుంబానికి అందాలి....



● భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 28:** ప్రజాపాలన ద్వారా ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి కుటుంబానికి అందాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషంగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఐదు గ్యారెంటీ పథకాలకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని ఆయన వలిగొండ మండలం నాతాళ్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... నాతాళ్లగూడెంలో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటించడం ఎవరూ అనుకోలేదని,ఇది ధైర్యం కలిగిన ప్రభుత్వమని, కొత్త ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీలపైనే మొదటి సంతకం చేశారని, ముఖ్యమంత్రి చెప్పింది చేస్తున్నారని, తెలంగాణ వాసులకు మంచి రోజులు వచ్చాయని,ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని, గతంలో ఆరోగ్యశ్రీ వైద్య సహాయం క్రింద ఉన్న 5 లక్షలను పది లక్షలకు పెంచారని,రెండు గ్యారెంటీలు మొదలయ్యాయని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులో కోరిన విధంగా రైతుభరోసా,గృహజ్యోతి, మహాలక్ష్మి,చేయూత,ఇందిరమ్మ ఇండ్లు పథకాలు అమలుచేయడం జరుగుతుందని, విద్యాసంస్థలు మొదలైనప్పుడు విద్యావికాసం పథకం అమలు జరుగుతుందని తెలిపారు.ప్రజాపాలన అంటే అధికారులు మీ మధ్యకు రావడమని, ఆరు గ్యారెంటీలు అందరికీ చేరాలని, సమాజంలో అంతా బాగుండాలని, అతి పేదవాని నుండే పథకాలు అమలు కావాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషంగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పరిశీలన చేసి అవసరమైన చోట బ్రిడ్జిల నిర్మాణం చేపడతామని, రోడ్ల పనులు మిగిలినపోయిన, ఆగిపోయిన చోట పనులు చేపడతామని, మట్టి రోడ్లను బిటి రోడ్లుగా మార్చడం జరుగుతుందని, సాగునీరు కాల్వలకు సంబంధించి అవసరమైన నిధులు తెచ్చి కాలువలను వెడల్పు చేయడం గుర్రపు డెక్కను తొలగించడం చేస్తామని, కోవిడ్ వలన క్యాన్సిల్ అయిన బస్సులను పునరుద్ధరిస్తామని, బస్సులు గ్రామాలకు వెళ్లేలా చర్యలు తీసుకుంటామని, అందరికి మంచి మేలు జరిగే కార్యక్రమాలు చేస్తామని అన్నారు.జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు మాట్లాడుతూ. ... ప్రభుత్వమే మీముందుకు వచ్చి ఏప పథకాలు కావాలని అడుగుతున్నదని, గురువారం నుండి వచ్చే జనవరి 6 వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా 5 గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని,ఎవరైనా దరఖాస్తులు అందించేందుకు రాలేకపోతే ఆందోళన చెందనవసరం లేదని,గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఒక కౌంటర్ ఏర్పాటుతో దరఖాస్తులు తీసుకొంటామని, 6 వ తేదీ వరకు కూడా ఎవరైనా దరఖాస్తు ఇవ్వలేకపోతే సంబంధిత తహశీలుదారు కార్యాలయం,మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు.దరఖాస్తు నింపలేని వారి కోసం హెల్ప్ డెస్క్ సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు.ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు ప్రారంభమయ్యాయని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం క్రింద 1672 రకాల జబ్బులకు 5 లక్షల నుండి పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు.గ్రామ సభలో తొలుత జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించడం జరిగింది. అనంతరం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి,ఎంపిపి రమేశ్ రాజు,జడ్పిటిసి పద్మా అనంతరెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి, మండల అభివృద్ధి అధికారి గీతా రెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లేశం, ఎంపిటిసి నర్సింహ్మా, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## అక్కంపల్లి గ్రామపంచాయతీ దగ్గర ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభోత్సవం.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 28.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామపంచాయతీ దగ్గర రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమం గ్రామ సర్పంచి గుడిసె రాజేశ్వరి నరసింహ ప్రారంభించినారు. సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులైన అందరూ దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశం వారం రోజులు వరకు మన గ్రామపంచాయతీ దగ్గర కౌంటర్ ఏర్పాటు చేసి అధికారులు ఉంటారని ఎవరు అధైర్య పడవద్దుఅని ఆమె మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మండలాధికారులు జిల్లా అధికారులు గ్రామ సెక్రెటరీ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .

## భక్తులందరికీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలి.

● సిద్దారం గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న సండ్ర వెంకటవీరయ్య .



**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** భక్తులందరికీ అందరికీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లి మండలం సిద్దారం గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన సండ్ర వెంకట వీరయ్య కి మేళతాళాలతో, వేద మంత్రాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.

## ప్రజా పరిపాలన దరఖాస్తు స్వీకరణ

● కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్.




**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** సత్తుపల్లి పట్టణం – సత్తుపల్లి మున్సిపల్ లోని పలు వార్డులలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పరిపాలన అభయ హస్తం గ్యారంటీ పథకాలు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం ప్రజలతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు 6 గ్యారంటీ పథకాలు అమలు పరిచే ప్రక్రియ చేపట్టినందుకు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు తరుపున ధన్యవాదములు తెలిపారు. ప్రజా పరిపాలన కార్యక్రమం లో ప్రజల నుండి దరఖాస్తు లు ఎటువంటి పక్ష పాతం లేకుండా చూడాలి అని, ప్రజలకు దరఖాస్తు లు పూర్తి చేసే ప్రక్రియ తెలియజేయ్యాలి అని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు అందరికి 6 గ్యారంటీ పథకాలు అమలు చెయ్యటమే మా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపిన అన్నారు. అర్హులు గల ప్రజలందరికి పథకాలు అందుతాయి అని కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ సుజాత , మున్సిపల్ చైర్మన్ కొసంపూడి మహేష్ , వైస్ చైర్మన్ తోట సుజాల రాణి , కౌన్సిలర్ మారుతీ సూరిబాబు , ప్రభుత్వ అధికారులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## అభయహస్తాం గ్యారెంటీల దరఖాస్తు సేకరణ కార్యక్రమన్నీ ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య...






**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 28 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ఆలేరు మున్సిపాలిటీ లోని సాయిగూడెం లో ప్రజాపాలన గ్రామ సభలో అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల సేకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.దరఖాస్తు సేకరణ కౌంటింగ్ ప్రారంభించి ప్రజల వద్ద నుండి ఆరు గ్యారెంటీ ల పథకాల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీలను ప్రజల వద్దకి తీసుకువెళ్లాలని ఉద్దేశంతో ప్రజాపాలన గ్రామసభను ఏర్పాటు చేసిందని,ఈ గ్రామ సభలో ఆరు గ్యారెంటీల దరఖాస్తులను ప్రజల వద్ద నుండి స్వీకరింస్తారని తెలిపారు.మొట్ట మొదటగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని,ఆరోగ్యశ్రీ 10 లక్షల పథకాన్ని ప్రారంభించినట్లు బీర్ల ఐలయ్య గారు తెలిపారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజల వద్దకే పాలన అనే లక్ష్యంతో ప్రజాపాలన కార్యక్రమంతో గ్రామాల అభివృద్ధి,వ్యక్తిగత అభివృద్ధి జరగాలని కోరికతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు బీర్ల ఐలయ్య గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ అండ్ పీజీ కళాశాలల కోశాధికారి గా దరిపెల్లి ప్రవీణ్ కుమార్

● నూతన ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కారం
● కళాశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించడానికి కృషి



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 28 :** మహాత్మా గాంధీ యునివర్సిటీ అనుబంధంగా ఉన్న డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఉమ్మడి నల్గొండ జిల్లా కోశాధికారి గా భువనగిరి సాయికృప డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ దరిపెల్లి ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా దరిపెల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నల్లగొండ లో బుధవారం జరిగిన సమావేశంలో తనని కోశాధికారి గా ఎన్నిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఎస్వీ సీ ప్రకాశ్,కేజీ టు పీజీ విద్యాసంస్థల రాష్ట్ర కన్వీనర్ జి. రమణారెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.సూర్యనారాయణ రెడ్డి , మరియు వివిధ కళాశాలల మేనేజ్మెంట్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం ద్వారా డిగ్రీ అండ్ పీజీ కళాశాలల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న డిగ్రీ అండ్ పీజీ కళాశాలల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు కృషి చేస్తామని ఆయన అన్నారు.తనను ఉమ్మడి నల్గొండ జిల్లా కోశాధికారి గా ఎన్నిక చేసి,తన భాధ్యతలు మరింతగా పెంచారని ఆయన అన్నారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు...

## చిన్నంబావి మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139 వ ' ఆవిర్భావ దినోత్సవం

● సోనియమ్మ సేవలు మరువలేనివి
● కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతి ఒక్కరు స్వీకరించాలి
● రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
● రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తోనే కొల్లాపూర్ అభివృద్ధి సాధ్యం
● కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్
● చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్

**సీ కే న్యూస్ ప్రతినిధి చిన్నంబావి :** చిన్నంబావి మండలం లోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ మరియు కార్యకర్తల ఆహ్వానం మేరకు వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న పేద ప్రజల డాక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడాల శ్రీనివాస్ అనంతరం ఆయన కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది అనంతరం కార్యకర్తలకు కేక్ పంచడం జరిగింది

ఈ సందర్భంగా డాక్టర్ పగిడాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలోని ప్రజలకు సోనియమ్మ కుటుంబం చేసినటువంటి సేవల గురించి ప్రజలకు వివరించారు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సొంత మండలంలోని కార్యకర్తల సమక్షంలో ఈ జండా ఆవిష్కరణ చేయడం చాలా ఆనందంగా వుంది అంటూ ఆయన ఈ విధంగా మాట్లాడడం జరిగింది మంత్రి జూపల్లి కృష్ణారావు నాయకత్వంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేద్దాం రానున్న స్థానిక సమస్యల ఎన్నికలలో అన్ని గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొనీ మంత్రి జూపల్లి కృష్ణారావు కి వారిని బహుమతిగా ఇద్దాం అంటూ కార్యకర్తలకు తగిన సూచనలు విలువైన అంశాలు తెలపడం జరిగింది రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తోనే కొల్లాపూర్ అభివృద్ధి సాధ్యం అంటూ ఆయన ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున సందడి చేస్తూ ఈలలు వేస్తూ జై రేవంత్ రెడ్డి జై జూపల్లి కృష్ణారావు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడం జరిగింది





ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 28,**మణుగూరు పీకే 1 సెంటర్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కురం రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ (ఐ)పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరయి కాంగ్రెస్ పార్టీపతా కాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

స్వాతంత్రం తెచ్చింది తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన పార్టీ కాంగ్రెస్ త్యాగాల చరిత్ర కాంగ్రెస్ పార్టీ దే భారత దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన ఘన కీర్తి గల పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని అలాంటి కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్రం తెచ్చిందని, తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.

బడుగు బలహీన వర్గాలకు సమానత్వమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందన్నారు. త్యాగాల పునాదులపై నే కాంగ్రెస్ నిర్మాణం జరిగిందని దివంగత ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కొనియాడారు. గాంధీ, నెహ్రూ నాయకత్వంలో దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహించి ఆంగ్లేయులను తరిమి కొట్టిన ఘనత పార్టీకే చెందుతుందన్నారు. 1947లో స్వాతంత్ర్య అనంతరం భారతదేశంలో 49 ఏళ్ల అధికారంలో బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టినందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని తెలిపారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీలో సభ్యునిగా పని చేస్తున్నందుకు గర్వించాలన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శివ సైదులు, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కురం వీరన్న, కటుకూరి శ్రీనివాస్, కూచిపూడి బాబు,మహబూబ్ పాషా,యూత్ కాంగ్రెస్ నాయకులు అయితన బోయిన రమేష్, ఐతన బోయిన సతీష్. దడదాసు కృష్ణ,చెవుల రవికుమార్, దాసరి లింగయ్య, బానోత్ మున్న, పుట్టి రవి, నున్న రామారావు, చల్లా అంజి, తమ్మిశెట్టి బాలు, నిమ్మనుగొట్టి. శ్రీను, పాతూరి వెంకన్న ,జగన్, దిండు ప్రశాంత్, మహిళాకాంగ్రెస్ నాయకులు ఆముదాల శ్యామల, రొండ, శ్రావణి,కురం లక్ష్మి, బోళ్ళ. అనసూర్య,ఉప్పాడి అనిత, పోతురాజు పూజిత, పిట్టల,చల్ల మంగ, కుంచం పద్మ, పేర్ల నిర్మల ,పేర్ల లత,కారం.అనిత, గీత, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- కాంగ్రెస్ పార్టీ ద్వారానే భారతదేశానికి స్వతంత్రం- ఎమ్మెల్యే మట్టరాగమయి.





**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సత్తుపల్లి నియోజకవర్గం లో ని సత్తుపల్లి కల్లూరు వేంసూరు లో ఘనంగా నిర్వహించారు,

ఎమ్మెల్యే మట్ట మాట్లాడుతూ గత చరిత్ర చూసుకుంటే జాతీయ కాంగ్రెస్ పార్టీ ద్వారానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది,అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావడానికి ఎంతో మంది జాతీయ,రాష్ట్ర నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు కష్టపడితేనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది అని తెలిపారు.. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఎగరవేసి కేక్ కట్ చేసి టపాసులు కాల్చి ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# గోబ్రియ నాయక్ మృతికి దయాకర్ రెడ్డి సంతాపం



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్ :** మండలంలోని కస్నా తండా కి చెందిన తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి తండ్రి అజ్మీరా గోబ్రియ నాయక్ అనారోగ్యంతో అకాల మరణం పొందారు. ఈ సందర్భంగా కస్నా తండాలోని ఆయన మృతదేహాన్ని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోబ్రియ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ని ప్రార్థించారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కళ్ళెం వెంకట రెడ్డి తదితరులున్నారు.

# గ్యారంటీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించాలి.

- దరఖాస్తుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి.
- గ్రామ సభలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 28,**ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఆరు పథకాలు ప్రతి పేదవాడికి గ్యారంటీగా అందించాలని కొత్తగూడెం శాశనసభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులకు సూచించారు. చుంచుపల్లి మండలం, ఎన్ కే నగర్ బాదావత్ తండా గ్రామ పంచాయతీలో గురువారం జరిగిన ప్రజాపాలన గ్రామ సభకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పేదల స్థితిగతులు మారతాయని అన్నారు. పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తావుండబోదని, ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఆరు రోజుల పాటు జరిగే గ్రామ, వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమకు కావాల్సిన పథకాన్ని దరఖాస్తు రూపంలో అధికారులకు అందించాలని కోరారు. అభయ హస్తం దరఖాస్తుల కొరత లేకుండా అధికారులు చర్యను చేపట్టాలని, ప్రతి ఇంటికి దరఖాస్తు చేరే విదంగా తగిన ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులపై త్వరితగతిన విచారణ పూర్తిచేసి పథకాలు అమలు చేయాలనీ కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో జెడ్పి సీఈవో విద్యాలత, ఎమ్మార్వో కృష్ణ, ఎంపివో సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సోమేశ్వర రైతు సంఘం 8వ వార్షికోత్సవంలో పాల్గొన్న బీర్ల ఐలయ్య





**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 28:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమేశ్వర రైతు సంఘం 8వ వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వం విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,ప్రజాప్రతినిధులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..సంఘం సభ్యులకు శుభాకాంక్షలు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మండల కేంద్రంలో ప్రజాపాలన.

## అభయ హస్తం 6 గ్యారంటీపథకాలు.

- ప్రారంభోత్సవం.
- చేసినఎమ్మెల్యే.
- కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 28.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నతాళ్లగూడెం సంగెం గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన. అభయ హస్తం 6 గ్యారంటీల పథకాలు తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు అందే విధంగా చేపట్టిన ఈ పథకాలను ముఖ్య అతిథులుగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం చేసినారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు ప్రతి ఒక్క పేదవారు. ఈ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ నాతాళగూడెం సర్పంచి ఉలిపే మల్లేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలుసం బాలరాజు. గ్రామ శాఖ అధ్యక్షులు. ఎంపీటీసీ మోటే నరసింహ.సంఘం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం సంజీవరెడ్డి.సంఘం సర్పంచి కీసరి రామిరెడ్డి. మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ గౌడ్. సంఘం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పబ్బతి వెంకటేశం .జిల్లా అధికారులు మండలాధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు మండలంలోని ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాదాస్పద స్థలంలో సమావేశాలు అడ్డుకోండి

**తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన రాజాపురం భూ బాధితులు**

**తెలంగాణ ట్రైబల్ పాస్టర్ అసోసియేషన్లోనూ మొర పెట్టుకున్నబాధితులు**

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం:** ములకలపల్లి మండలం జగన్నాథపురం పరిధిలోని రాజాపురం గ్రామానికి చెందిన ఊకె రాజేంద్రప్రసాద్ తన భూ వివాదం విషయంలో మరోసారి ములకలపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. ఇప్పటికే ఈ కేసు తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో విచారణలో ఉంది. రెవెన్యూ అధికారుల సూచన మేరకు మేము సంయమనం పాటిస్తూ అక్కడికి వెళ్లడం లేదని కానీ వివాదాస్పదంగా మారిన ఈ స్థలంలో భారీ ఎత్తున సభలు సమావేశాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ విషయమై తెలంగాణ ట్రైబల్ పాస్టర్స్ అసోసియేషన్లో కూడా ఫిర్యాదు చేశామని వారు కూడా సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. ములకలపల్లి మండలం జగన్నాధపురం రెవెన్యూ గ్రామ పరిధిలో గల రాజాపురం గ్రామంలో సర్వే నంబరు 618/2 లో ఉన్న సుమారు యకరంన్నర స్థలాన్ని సీతాయిగూడెం పంచాయతీ కొమ్ముగూడెం గ్రామానికి చెందిన మడి వెంకటేశ్వర్లు అలియాస్ ఎలిశా మరియు అతని కుమారుడు మడి వినోద్ అలియాస్ డేవిడ్ సన్ లు ఆక్రమించారని వివాదం రేగిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో జరిగిన వాగ్వాదంలో మడి వినోద్ అలియాస్ డేవిడ్ సన్ అతని అనుచరులు బాధితులైన ఊకే రాజేంద్రప్రసాద్ మరియు వారి కుటుంబ సభ్యులపై తుపాకీ గురిపెట్టి అల్లకల్లోలం సృష్టించిన విషయంలో మడి వినోద్ అలియాస్ డేవిడ్ సన్ అతని అనుచరులపై కేసు నమోదు కావడమే కాకుండా రీమాండుకు కూడా వెళ్లారు. మడి వెంకటేశ్వర్లు అలియాస్ ఎలిశా మొబైల్ కోర్టులో తప్పుడు పత్రాలు సమర్పించారని అందుకే తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించామని ఊకే రాజేంద్ర ప్రసాద్ తెలిపాడు. రెవెన్యూ అధికారులు మరొకసారి వివాదాస్పదం అయిన స్థలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విచారణ పూర్తయ్యే వరకు ఇట్టి స్థలంలో ఎవ్వరూ ఉండరాదని సూచించారు. వారి సలహా మేరకు ఊకే రాజేంద్ర ప్రసాద్ కుటుంబ సభ్యులు ఈ స్థలంలో ఇప్పటి వరకూ అడుగు పెట్టడం లేదు. కానీ మడి వెంకటేశ్వర్లు అలియాస్ ఎలిశా ఈ స్థలంలో తనకే వచ్చిందని తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా ఆ స్థలంలో వేరే గ్రామాలకు చెందిన యువతులను అక్కడ ఉంచడం స్థానిక రాజపురం గ్రామస్తులకు అస్సలు ముఖ పరిచయం కూడా లేని వ్యక్తులు ఆ స్థలంలో రాకపోకలు సాగించడం లాంటివి చేస్తున్నారని బాధితులు తెలిపారు. అంతే కాకుండా ఒక అటవీ అధికారి కూడా కొన్నాళ్లుగా అక్కడే మకాం వేసి ఉన్నాడని అందుకే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.





# తొలిమెట్టు,ఉన్నతి కార్యక్రమాలు అమలు చేయాలి



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 28**

తొలిమెట్టు,ఉన్నతి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని యాదాద్రి జిల్లా సీ.ఎం.ఓ పెసరు లింగారెడ్డి ఉధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా బుధవారం ఆయన మరియు ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్ ఆలేర్ మండలం లోని వివిధ పాఠశాలలను పరిశీలించారు.విద్యార్థుల హాజరును,ప్రగతిని క్రమం తప్పకుండా మదింపు చేసి,ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు.10 వ తరగతి విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధను పెట్టి,లక్ష్య కార్యక్రమం ప్రకారం వంద శాతం ఫలితాల లక్ష్యంగా కృషి చేయాలని కోరారు.మండల కేంద్రములోని జి.ప.ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాలలను వారు పరిశీలించారు.మండల వనరుల కేంద్రాన్ని,ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవిత కేంద్రాన్ని కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శేఖర్,సీ.ఆర్పీ తిరుపతి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో పాల్గొన్న పొదెం వీరయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 28,**తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యొక్క ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయం లో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పొదెం వీరయ్యకిబిలి స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు.. గ్రామ సభలో పాల్గొన్న వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి జిందా, దొడ్డిపట్ల కోటేష్, ధనకొండ ప్రసన్న,టిడిపి నాయకులు ఎండి అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యం.

- నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తాం.
- 5 షాఫ్టు మైన్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 28,**కొత్తగూడెం : సింగరేణి సంస్థ పరిరక్షణ, మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యంతో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పని చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా స్పష్టం చేశారు. గురువారం వీకే.5 మెనులో జరిగిన పిట్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల పక్షాన ఉండి, కార్మికులు, సంస్థ కోసం పోరాడే సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని కార్మికులు గుర్తించారని అన్నారు. ప్రస్తుత, గత సర్కారు సంఘాలను బుద్ధి చెప్పి సింగరేణి, కార్మికుల మనుగడను కాపాడే సంఘానికి కార్మికులు పట్టం కట్టారని, వారి నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. నూతన భూగర్భ గనులు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామని, కార్మిక హక్కులను కాపాడతామని అన్నారు. ఎన్నికల సమయంలో కార్మికుల ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయిస్తామని అన్నారు. బొగ్గు బావులను వేలం వేయించే విధానానికి స్వస్తి పలికే విధంగా పాలకులపై వత్తిడి తెస్తామని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తమ గుర్తింపు సంఘానికి సహకరించాలని అందించాలని కోరారు. ఏఐటీయూసీని గుర్తింపు సంఘంగా గెలిపించిన కార్మికవర్గానికి అయన కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలుపొందడంపై సంబురాలు చేశారు. శేషగిరిభవన్ ఆవరణలో బాణాసంచా కాల్చి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. సమావేశంలో యూనియన్ నాయకులు వట్టికొండ మల్లికార్జున్ రావు, బందెల నర్సయ్య, జె గట్టయ్య, సియాద్రి నాగేశ్వర్ రావు, ఉమాయున్, కత్తెర రాములు, భూక్యా రమేష్, సందెబోయిన శ్రీనివాస్, మురాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ప్రజాపాలన. అభయ హస్తం 6 గ్యారంటీపథకాలు.

- ప్రారంభోత్సవం.
- గ్రామ సర్పంచ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 28.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అక్కంపల్లి గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన. అభయ హస్తం 6 గ్యారంటీల పథకాలు తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు అందే విధంగా చేపట్టిన ఈ పథకాలను గ్రామ సర్పంచి గుడిసె రాజేశ్వరి నరసింహ పాల్గొని ప్రారంభోత్సవం చేసినారు.

ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు ప్రతి ఒక్క పేదవారు.

ఈ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో .జిల్లా అధికారులు మండలాధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు మండలంలోని ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పుసాక పంచాయతీ లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 28,**
నాడు దేశానికి స్వాతంత్ర్యం నేడు తెలంగాణ రాష్ట్ర సాఫల్యంలో కీలకభూమి పోషించిన కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని తమ భుజాలపై బాధ్యతగా మోస్తూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకి కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకి కాంగ్రెస్ పార్టీ 139బివ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాహాడ్ మండలం ఉప్పసాక పంచాయతీ సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు,అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలనుదజెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్- పాయం- వెంకటేశ్వర్లు, తాటి.గోవిందా, సీనియర్ నాయకులు- వర్సా.లక్ష్మయ్య, మడకం. చంద్రం, సపకం. నాగేశ్వరావు, యడమ. రామారావు, తాటి.దానియెలు, కందుల .రాంబాబు, కోర్సా. వెంకట్,రమేష్,నాగేశ్వరరావు,ప్రసాద్,సీతారామ్,రాంబాబు,చంటి,సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 28,**
ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం నాడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం ను భద్రాచలం గ్రామంలోని పంచాయతీలో జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి 6 గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ ప్రతి వార్డులలో ప్రజాపాలన సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి ,రైతు భరోసా ,చేయూత ,గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు ,మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తులు ఉచితంగా ప్రజలకు



ఇస్తున్నామని ఒక రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. దరఖాస్తులు జిరాక్స్ థియేటర్కు నామమాత్రపు ధర తీసుకోవాలని చెప్పారు. ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలతో పాటు పోలీస్ కేసు నమోదు సెంటర్ మూసివేస్తామని అన్నారు. దరఖాస్తులు పూర్తి చేయుటకు అన్ని కేంద్రాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినట్లు అన్నారు. ప్రజలు దళారులను నమ్మొద్దని ఎవరైనా ప్రజలను తప్పుదోవ పట్టిస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామని సలహాలు సూచనలు కొరకు ప్రజాపాలన కేంద్రాల అధికారులను ప్రజలు సంప్రదించాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో అనిల్ కుమార్ ,డి ఆర్ డి ఏ సి సి సీతారాములు, ఆర్ ఐ నరసింహా రావు ,అంగన్వాడి టీచర్లు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను ప్రజల వద్దకు తీసుకురావడమే ప్రజాపాలన..

రామచంద్రపురంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి





**ఖమ్మం జిల్లా తల్లాడ మండలం సీకే న్యూస్ రిపోర్టర్ : విజయ్ డిసెంబర్ 28:** అధికారులను ప్రజల వద్దకు తీసుకురావడమే ప్రజాపాలన ప్రభుత్వమని, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గెలిచిన 48 గంటల్లోనే ఆరు గ్యారంటీలను ప్రారంభించారని సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం తల్లాడ మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాల ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేశారని, అందులో భాగంగా ప్రస్తుతం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులే ప్రజలకు వద్దకు వచ్చే విధంగా ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టారని ఆమె తెలిపారు. ప్రతిఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరు అధైర్య పడద్దని, ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఈ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తహసిల్దార్ రవికుమార్, ఎస్సై పి. సురేష్, గ్రామ సర్పంచ్ నునావత్ కవిత, నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు వడ్డే రామారావు, పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, తాళ్ళ జోసెఫ్, దుండేటి వీరారెడ్డి, వెమిరెడ్డి కృష్ణారెడ్డి, రేగళ్ల రామారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలకు కుల ఆధాయ దృవీకరణ పత్రాలు అవసరం లేదు : జిల్లా కలెక్టర్



**ఖమ్మం జిల్లా తల్లాడ మండలం సీకే న్యూస్ రిపోర్టర్ : విజయ్ డిసెంబర్ :28**
ప్రజాపాలన దరఖాస్తులకు ఆదాయం, కమ్యూనిటీ సర్టిఫికెట్ల అవసరం లేదు. ఆధార్ కార్డుల్లో ఆంధ్రప్రదేశ్ పేరును మార్చుడం సవరణలు అవసరం లేదు. మీ దగ్గర ఉన్న ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ మాత్రమే సమర్పించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు

# తుఫాన్ పేటలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పార్టీ జెండాను ఎగరవేసిన చెంచల శ్రీనివాస్

**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 28:**చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెంచల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని చెంచల శ్రీనివాస్ ఎగురవేశారు. ఈ సందర్భంగా చెంచల శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందే దేశంలో ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి గెలిపించిన ప్రజలకు త్వరలోనే అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రధాన కార్యదర్శి పగడాల నవీన్, సీనియర్ నాయకులు గొండమోని నర్సింహా, వర్కారి యాదయ్య, చెంచల యాదయ్య, చెంచల పోచయ్య, గంథం ఆంజనేయులు, పరిధం శేఖర్, బక్కతట్ల మల్లేష్, మంటిపల్లి రాజు, వర్కారి రాజులు, పగడాల శ్రీనివాస్,బతరాజు నర్సింహా, వర్కారి రవి, గొండమోని నవీన్, వర్కారి, బాలరాజు, బాను, మల్లేష్, గొండమోని జంగయ్య, చక్రం లింగస్వామి, పెనుగొండ చంద్ర శేఖర్, మంటిపల్లి లకేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ కంకణాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృష్టమైన దృశ్యం రాజేందర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం వెలుగు చూసింది



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యువకుడు అదృశ్యమైన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం వెలుగు చూసింది. ఎస్సై మౌనిక తెలిపిన వివరాల వివరాల ప్రకారం ... అత్తాపూర్ లో ఉన్న పత్రిక ఆఫీస్ మీటింగ్ కు పాల్గొన్న శానగొండ చిరంజీవి వయసు (39),తన స్వగ్రామం బోగారం, రామన్నపేట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా కు వెళ్లే క్రమంలో గతవారం డిసెంబర్ 21 గురువారం రోజున రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో అదృశ్యమయ్యాడని తన మిత్రుడు శేఖర్ స్థానిక రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రాజేంద్రనగర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మౌనిక తెలిపారు. ఆచూకీ తెలిసినవారు ఈ నెంబర్ కు 9705151885 సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

# ఏజెన్సీ ప్రాంతాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపిక పెసా గ్రామసభల ద్వారానే జరగాలి

- ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్




**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్.డిసెంబర్ 28.**ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ఆదివాసులపై కుటీల కుతంత్రాలు చేస్తూ ఆదివాసి జీవన విధానాన్ని సంస్కృతి సాంప్రదాయాలను విచ్ఛిన్నం చేస్తూ,అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని , విధ్వంసం చేశారని మండిపడ్డారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన ప్రజా పాలన పేరిట నిర్వహించే గ్రామ సభలు 5వ షెడ్యూల్డ్ ప్రాంత పరిధిలో పేసా చట్టం 1996,%ూ=%1/59,1/70 చట్టాలకు లోబడే జరగాలి అన్నారు. గతంలో గృహలక్ష్మి పథకం విషయంలో గౌరవ రాష్ట్రఉన్నత న్యాయస్థానం %ఔజూ 29444 ూఖీ% 2023 ద్వారా తేదీ 19.10.2023 ద్వారా లబ్ధిదారుల ఎంపిక ,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పెసా గ్రామసభల ద్వారా చేయాలని గతంలో మధ్యంతర ఉత్వర్వులు ఇచ్చారని అన్నారు.5వ ఏజెన్సీ ప్రాంతంలో తెలంగాణ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక పేసా గ్రామసభల ద్వారానే జరగాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏటూర్ నాగారం డివిజన్ అధ్యక్షులు టింగ బుచ్చయ్య, గొంది కామేష్, పూనెం రాధాకృష్ణ, వాజేడు మండల కార్యదర్శి సుధాకర్, వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు, చంటి, నేత్ర నందు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ జెండా ఎగరవేసిన దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**సీ కే న్యూస్ :**మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఈరోజు నుంచే ప్రారంభించడం జరిగింది అన్నారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పినట్టుగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని అన్నారు. ప్రతి ఒక కాంగ్రెస్ కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి వారి యొక్క సమస్యలు పరిష్కరించి వెంటనే వారికి కాంగ్రెస్ పార్టీ పథకాలను ఇంటింటికీ అందించాలని వారు కోరారు,

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, దుబ్బాక నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షులు నర్సిములు, ఫిషర్ అధ్యక్షులు సోమా వెంకటేష్,వివిధ గ్రామాల అధ్యక్షులు, సినియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ యూత్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,కాషాబోయిన భాస్కర్,బాల్ రెడ్డి, చిట్టా బోయిన వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వాలను ప్రజల వద్ద కు తీసుసుకువచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.

- ఎటువంటి పక్ష పాతం లేకుండా చూడాలి.
- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి.



**సీకే న్యూస్ కల్లూరు ప్రతినిధి మునీర్.**కల్లూరు మండలం లక్ష్మి పురం గ్రామం లో తెలంగాణ రాష్ట్ర "ప్రజా పరిపాలన" అభయ హస్తం గ్యారంటీ పథకాలు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం గురువారం సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రజలతో కలిసి ఘనంగా ప్రారంభించినారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు 6 గ్యారంటీ పథకాలు అమలు పరిచే ప్రక్రియ చేపట్టినందుకు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు తరుపున ధన్యవాదములు తెలియజేస్తూ ప్రజా పరిపాలన కార్యక్రమం లో ప్రజల నుండి దరఖాస్తు లు ఎటువంటి పక్ష పాతం లేకుండా చూడాలి అని, ప్రజలకు దరఖాస్తు లు పూర్తి చేసే ప్రక్రియ తెలియజేయ్యాలి అని ,సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు అందరికి 6 గ్యారంటీ పథకాలు అమలు చెయ్యటమే మా ప్రభుత్వ లక్ష్యం అని ,అర్హులు గల ప్రజలందరికి పథకాలు అందుతాయి అని కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపి 6 గ్యారంటీ పథకాలు అమలు పరుస్తున్న కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ కి, సీఎం శ్రీ రేవంత్ రెడ్డి కి, రాహుల్ గాంధీ గారికి ధన్యవాదములు తెలిపినారు.

ప్రజా పరిపాలన కార్యక్రమం లో ఎంపీడీఓ ,సర్పంచ్ ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## శంకర్పల్లిమండలంలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



**సీకే న్యూస్ :**ఈరోజు కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా మండల కాంగ్రెస్ కార్యాలయం ముందు మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య గారు మరియు బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు స్వీట్లు పంచుకొంటూ శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలకి మరియు కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.. అప్పటి నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు దేశ ప్రజలకి అందించిందని గుర్తు చేశారు.. దేశంలో కుల మతాలను కలుపుకుపోయే తత్వం అది కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి ఎలా వచ్చిందో అలాగనే మరి 4 నెలల్లో భారతదేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి గారు,ఎంపీటీసీ ఇక్బాల్ గారు,సర్పంచ్ ప్రభాకర్ గారు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గణపురం ప్రసాద్ గారు,నర్సింహ రెడ్డి గారు,బీసీ,ఎస్సీ,మహిళ సెల్ అధ్యక్షులు శ్రీధర్ గారు,ప్రభావతి ఆనంద్ గారు,రామకృష్ణ గారు,కోదండం గారు,శివ ప్రసాద్ గారు, యూత్ కాంగ్రెస్ నాయకులు శేకర్,బసవ రెడ్డి,నాగ భూషణం, సంగమేశ్వర్,సురేష్ గౌడ్,యాదగిరి,గుల్ల ప్రసాద్,పాండు రంగ రెడ్డి,వెంకటయ్య,,యాదయ్య,శేకర్,మల్కయ్య, వెంకటేష్,బందయ్య గౌడ్, సుధీర్ ,సయ్యద్,వసంత్ కుమార్,వెంకట్ మరియు మండల పరిధిలోని పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు...

# 1,2,3 వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



**సీకే న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 28:**చౌటుప్పల పట్టణ మున్సిపల్ కేంద్రంలోని 1,2,3 వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో అభయ హస్తం 06 గ్యారంటీల పథకాలు ప్రజలందరీకి చెందుతాయి అన్నారు. ప్రజా పాలన కోరుకుని, ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మాట ఇచ్చినట్టుగానే ప్రమాణ స్వీకారం రోజునే అభయ హస్తం ఆరు గ్యారెంటీల పై తొలి సంతకాన్ని చెసింది మన ప్రభుత్వం. కొలువుదీరిన 48 గంటల్లోనే తెలంగాణ ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులైన వారందరికీ రాజీవ్ ఆరగ్య శ్రీ 10 లక్షల వైద్య సాయం గ్యారంటీలను అమలు చేసి చరిత్ర సృష్టించింది. అదే సంకల్పంతో మిగిలిన గ్యారెంటీలను కూడా నెరవేర్చేందుకు ప్రజా పాలన కార్యక్రమానికి.. మన ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ తెలియజేసేందుకు గర్విస్తున్నాము. చివరి వరుసలో ఉన్నా పేదవారికి కూడా సంక్షేమ పథకాలు అందినప్పుడే ఈ రాష్టం, దేశం అభివృద్ధి చెందుతుంది. ప్రజా పాలన ఉద్దేశము నిస్సహాయులకు సాయం చేయటమే స్వయంగా ప్రభుత్వమే ఇవాళ మీ వార్డుకి, మీ ఇంటికి వచ్చింది అని అన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల కోసం అర్హులైన ప్రతీ ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఈ మహత్తర అవకాశాన్ని మీ అందరూ సద్వినియోగం చేసుకుంటారని, ప్రజా ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమయజ్ఞంలో భాగస్వాములుకావాలని కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, ఏసిపి మొగిలయ్య, సిఐ దేవేందర్, ఆర్డీవో జగన్నాథం,విద్యుత్ శాఖ డీఈ విజయభాస్కర్ రెడ్డి, ఏఈ శ్యామ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,కౌన్సిలర్ కొరగొని లింగస్వామీ, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీద మల్లేష్, కొయ్యడ సైదులు, సుల్తాన్ రాజు, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, అంతటి బాలరాజు, కామిశెట్టి భాస్కర్, మాజీ సర్పంచి దొనకొండ ఈదయ్య, దొనకొండ క్రిష్ణ, నరసింహా, మరియు వివిధ శాఖల ఆఫీసర్స్,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు..

## దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ ,తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ..

### ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 28,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పార్టీ జెండా ఆవిష్కరించారు..అనంతరం వారు మాట్లాడుతూ,

139 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్రం తెచ్చిన గొప్ప చరిత్ర గల పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అధికారంలో ఉన్న లేకున్నా ఎప్పుడు ప్రజల కోసం పాటుపడే ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ స్థాపించి 138 సంవత్సరాలు పూర్తయి 139 సంవత్సరం లోకి అడుగు పెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. దేశానికి స్వాతంత్రం రావడం కొరకు కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాడిందని గుర్తు చేశారు, పార్టీ సముద్రం లాంటిదని ప్రతి కార్యకర్తకు స్వేచ్ఛ స్వాతంత్రం కలిగిన జాతీయ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా మొన్న జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీనీ ఆశీర్వదించి నందుకు ప్రజలందరికీ, అలాగే పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడిన కాంగ్రెస్ శ్రేణులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అగ్రనేత రాహుల్ గాంధీ భారతదేశ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ,సోనియా గాంధీ ప్రకటించి నటువంటి ఆరు గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తులు నేటి నుంచి ప్రారంభం అయ్యాయని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు..

ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి నితిన్, కరకగూడెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్,మండల మహిళా అధ్యక్షురాలు చందా వెంకట రత్నమ్మ, మండల నాయకులు ఎర్ర సురేష్, జలగం కృష్ణ, భూక్య అర్జున్, చిరుమళ్ళ ఉప సర్పంచ్ కోరం వెంకటేశ్వర్లు,మండల నాయకులు ఎల్లబోయిన సత్యం, అరెం నరసింహారావు, గొగ్గల రవి,దేంచనాల రాజేంద్రప్రసాద్, శేషగిరిరావు, ఎండి అశ్రఫున్, వార్డ్ మెంబర్ పోలేబోయిన సుజాత, గాందర్ల రామనాథం, కన్నయ్య, ఎండి హైమద్, కండె ధనుంజయ్, యువజన నాయకులు బాలకృష్ణ,కార్తీక్, ఫయాజ్,రియాజ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**సీకే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ డిసెంబర్ 28:**చేగుంట మండల్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో శంకరంపేట మండల్ చందాపూర్ గ్రామానికి చెందిన. బుదయ వెంకటమ్మ. ద్విచక్ర వాహనాపై భార్య భర్తలు వస్తుండగా వెనకనుంచి వస్తున. లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే పోతురాజు వెంకటమ్మ మృతి చెందడం జరిగింది వారి. భర్త. బుదయ్యకు తీవ్ర గాయాలు ఇవ్వడంతో హాస్పిటల్ కు తరలించడం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది

## చౌటుప్పల్ లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 28:**

దేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ 139 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చౌటుప్పల్ రాజీవ్ స్మారక భవనం ముందు చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండల కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 139 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్రం తెచ్చిన గొప్ప చరిత్ర గల పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అధికారంలో ఉన్న లేకున్నా ఎప్పుడు ప్రజల కోసం పాటుపడే ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ స్థాపించి 138 సంవత్సరాలు పూర్తయి 139 సంవత్సరం లోకి అడుగు పెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. దేశానికి స్వాతంత్రం రావడం కొరకు కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాడిందని గుర్తు చేశారు. పార్టీ సముద్రం లాంటిదని ప్రతి కార్యకర్తకు స్వేచ్ఛ స్వాతంత్రం కలిగిన జాతీయ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా మొన్న జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీనీ ఆశీర్వదించి నందుకు ప్రజలందరికీ, అలాగే పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడిన కాంగ్రెస్ శ్రేణులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అగ్రనేత రాహుల్ గాంధీ భారతదేశ ప్రధానమంత్రి



అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ,సోనియా గాంధీ ప్రకటించినటువంటి ఆరు గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తులు నేటి నుంచి ప్రారంభం అయ్యాయని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్, మునుగోడు నియోజకవర్గ వ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దగోని రమేష్ ,మునుగోడు నియోజవర్గ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాధగోని శేఖర్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్, కామ్మెట్టి భాస్కర్ గుప్త, సీనియర్ నాయకులు జీంద్రు అంజిరెడ్డి, నల్ల నరసింహ, మొగుదాల రమేష్ గుండు మల్లయ్య, ఎస్ కే జానీ బాబు, చింతల వెంకటరెడ్డి ,పాలడుగు వెంకటేశం గుప్తా , ఏనుగు రవీందర్ రెడ్డి,ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు ఊదరి నరసింహ, లందగిరి భీమయ్య, చెరుకు లింగస్వామి గౌడ్, కళ్లెం దయాకర్ రెడ్డి ,కొసనం భాస్కర్ రెడ్డి, ఆవుల యేసు, ఎర్రగోని లింగస్వామి, రావుల స్వామి, చింతల సాయిలు, మాదాని గోపాల్ ,దొనకొండ కృష్ణ సామకూర యాదయ్య, సామకూర రాజయ్య, ఎజాస్ పాషా,ఇప్ప వెంకటేష్, రవి ,మాదాని ఎల్లప్ప ,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వీపనగండ్ల మండల కేంద్రంలో ఈ కేవైసీ పేరుతో కొత్త రకం దోపిడి

- సిలిండర్ ఇంటికి చేరాలంటే చెయ్యి తడపాల్సిందే
- ఈ కేవైసీ కొరకు 200 కట్టాల్సిందే
- వీపనగండ్ల ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ అక్రమ దోపిడి
- కేంద్ర ప్రభుత్వం ఈ కేవైసీకి 200 కట్టమని చెప్పిందా..?
- కనీసం త్రాగు నీటి సదుపాయం కూడా కల్పించని డిస్ట్రిబ్యూటర్
- ఆకలి దప్పికలకు అల్లాడుతున్న ఇతర గ్రామస్తులు






**సీ కె న్యూస్ ప్రతినిధి సులిగిరి తరుణ్ జర్నలిస్ట్:**ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో 500 సిలిండర్ కొరకు గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడు కి ఉచితంగా ఈ కేవైసీ చేయాల్సి ఉండగా , కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని చెప్పటంతో మండలంలోని 8 వేలగ్యాస్ కనెక్షన్ లబ్ధిదారులు ఈ కేవైసీ కొరకు గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఆఫీస్ వద్ద బారులు తీరి ఉంటున్నారు, ప్రతి గ్రామాలలో గ్యాస్ డెలివరీ బాయ్స్ ఈ కేవైసీ కూడా చేయాల్సి ఉండగా నిబంధనలు వారు పాటించటం లేదు. ఈ కేవైసీ చేయటానికి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తమకు ఆప్షన్ ఇవ్వలేదని, ప్రతి లబ్ధిదారుడు డిస్ట్రిబ్యూటర్ ఆఫీస్ వద్దకు వచ్చి ఈ కేవైసీ చేయించుకోవాలని సమాధానం చెబుతున్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఈ కేవైసీ పేరుతో సురక్ష పైపును అధిక రేటుకు అంటగడుతూ దోపిడీకి పాల్పడుతున్నారని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు వాపోతున్నారు ఇక్కడ నీటి సౌకర్యం కూడా లేదని లబ్ధిదారులు అంటున్నారు. ఈ కేవైసీ చేయించుకోవడానికి వచ్చిన ప్రజలు దాహంతో అల్లాడిపోతున్నారు ఈ కేవైసీని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు లబ్ధిదారులకు ఉచితంగా చేయవలసి ఉండగా గ్యాస్ పైపును (సురక్షిత పైపు) తీసుకుంటేనే ఈ కేవైసీ చేస్తామని చెప్తున్నాడని తప్పని పరిస్థితుల్లో పైపులు కొని ఈకేవైసీ చేయించుకుంటున్నామని వాపోతున్నారు. ఇండియన్ గ్యాస్ డీలర్ 190 రూపాయలకు లబ్ధిదారులకు బలవంతంగా అంటగడుతున్నాడని, పైపును తీసుకోకపోతే ఈకేవైసీ చేయటం లేదని గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులు వాపోతున్నారు. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ను అధిక రేటుకు అమ్ముతున్నారని, విషయాన్ని పలుమార్లు జిల్లా అధికారులకు, స్థానిక రెవెన్యూ అధికారులకు తెలిపిన పట్టించుకోవటం లేదని పలువురు లబ్ధిదారులు వాపోయారు. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయం నుంచి 20 కిలోమీటర్ల దూరం వరకు డీలరే ఉచితంగా గ్యాస్ ను సరఫరా చేయాల్సి ఉండగా ఒక్కో సిలిండర్ పై 30 నుంచి 50 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని వాపోయారు, ఈ విషయం గురించి పలుమార్లు నిలదీస్తే మీ ఇష్టం ఉన్నవారికి చెప్పుకోండి అంటూ సమాధానం చెబుతున్నాడని అన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని ఈ కేవైసీ దోపిడీని అరికట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# అయ్యా మీరైనా నాకు న్యాయం చేయండి

- వికలాంగుల పెన్షన్ కోసం ఆరు సంవత్సరాల నుండి తిరుగుతున్న
- అంటూ కంట తడి పెట్టుకున్నా 72 సంవత్సరాల వికలాంగుడు
- రంగరెడ్డి జిల్లా నందిగామ మండలం లో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వెలుగులోకి



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 28:(సి కే న్యూస్ )** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఓ పెన్షన్ దారుడు తనకు పెన్షన్ మంజూరు అయ్యే విధంగా న్యాయం చేయాలని వేడుకున్నాడు రంగారెడ్డి జిల్లా నందిగామ మండలానికి చెందిన కుమ్మరి బ్రహ్మాచారి గత ఆరు సంవత్సరాల క్రితం తన కాలు విరిగి పోయి పూర్తిగా నడవడానికి రావడం లేదని నాటినుండి నేటి వరకు ఆర్డిఓ తాహాసిల్దార్ ఎంపిడిఓ కార్యాలయాల చుట్టు తిరిగి విసిగి వేసారిన బ్రహ్మాచారి ప్రజా పాలన కార్యక్రమంలో బాగంగా అప్లికేషన్ తీసుకొని న్యాయం జరుగుతుందేమోనని వచ్చాడు కంట తడి పెట్టుకుంటు తన ఆవేదనను వ్యక్తం చేశారు ఇప్పుడైనా ప్రభుత్వం అధికారులు తనకు న్యాయం చేయాలని కోరారు.

# కాఫేడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ






**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్.డిసెంబర్ 28.**ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం లోని కేఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వెంకటాపురం మండలాల లోని ఆలుబాక.ముత్తారం.సీతారాపురం.బోదాపురం. గ్రామం లోని నిరుపేద వృద్ధులకు వికలాంగులు కు దుప్పట్లు 60 మంది కీపంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాఫేడ్ డైరెక్టర్ లూర్దు రాజు మాట్లాడుతూ గత ఇరవై ఏళ్లు కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ వెంకటాపురం మరియు వాజేడు మండలాల అభివృద్ధికై మహిళ గ్రూప్స్,చిల్డ్రన్ పార్లమెంట్,యూత్ అండ్ ఫార్మర్ గ్రూప్స్, డ్రాప్ ఔట్ చిల్డ్రన్ కి విద్య,పేద ప్రజలకు నిత్యవసర వస్తువులు ఇవ్వడం, విలేజ్ లో మెడికల్ క్యాంపులు, చైల్డ్ రైట్స్, ట్రైబల్ రైట్స్ పై అవగాహన వంటి ఎన్నో రకాల అభివృధి కార్యక్రమలు చేస్తూ వస్తుందని మరియు ఇకపై తమ సేవలను ఇతర మండలాలకు కూడా విస్తరిస్తుంది అని చెప్పారు. . వారియొక్క సేవ కార్యక్రమాలలో వారికి సహకరిస్తున్న ప్రతిఒక్కరికీ తాము రుణపడి ఉంటామని చెప్పారు. అదే విధముగా కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ మాట్లాడుతూ మారు మూలా గ్రామాలు అభివృధి చేదే విధంగా మా వంతు కృషి చేయడం జరుగుతుంది సేవా కార్యక్రమాలు గురించి కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్. గోందిహనుమంత్.ఈకార్యక్రమంలో చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లూర్దు రాజు , కో ఆర్డినేటర్ హనుమంతు, ప్రశాంత్. ఇందిరా,పద్మ, ,నరేష్,ఉష, గ్రామస్థులు వృద్ధులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ కాస్ట్ కాలనీవాసుల సమస్యలను తీర్చిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**సికే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం కాప్రా లోని జనప్రియ ,సిల్వర్ క్రస్ట్ కాలనీలకు సంబందించిన సమస్యల మీద యాజమాన్యంతో చర్చించి సమస్యను పరిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి . ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి సాధ్యమైనంతవరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుని కృషి చేసిన ఎమ్మెల్యే గారికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బైరి నవీన్ గౌడ్, కాలనీ అధ్యక్షులు రజిత , ప్రధాన కార్యదర్శి విపణి,శ్రీవాణి ,కిరణ్ , విశ్వేశ్వర్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న ఎస్.లింగోటం గ్రామ కాంగ్రెస్ నాయకులు

మృతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం, 50కేజీల బియ్యం అందజేత



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 28**

చౌటుప్పల్ మండలం ఎస్ లింగోటం గ్రామానికి చెందిన చొప్పరి వీరయ్య కొద్ది రోజుల క్రితం అకాల మరణం చెందారు. గురువారం ఎస్. లింగోటం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం తో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎస్. లింగోటం గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, ఉప సర్పంచ్ గంగాపురం గంగాధర్, బాతరాజు నాగయ్య, చేవెళ్లి వెంకటేశం, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్, కుర్నాల రవీందర్, బాతరాజు లింగస్వామి, రాచకొండ ప్రవీణ్, పులిగిల్ల నరేష్, చొప్పరి జనార్ధన్, బోయిని స్వామి, చొప్పరి రామలింగం ,శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 41 రోజుల మండల దీక్ష పూర్తి చేసుకుని శబరి యాత్ర బయలుదేరిన స్వాములు




- కేశంపేట మండలం దత్తాయపల్లి గ్రామం నుండి

**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 28:( సి.కె న్యూస్ )**స్వామియే శరణం అయ్యప్ప కేశంపేట మండలం దత్తాయ పల్లి గ్రామంలో 41రోజులు భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి మండల దీక్షలు పూర్తిచేసుకుని శబరిమల యాత్ర బయలుదేరిన గురు స్వామి యాదయ్య ఆధ్వర్యంలో , కత్తి స్వామి కార్తీక్ , కత్తి లింగం స్వామి, పెద్ద రాములు, శ్రీనివాసులు , యాదయ్య, జంగయ్య,నర్సింలు,యాదయ్య, అంజయ్య, సత్యం,స్వామియే శరణం అయ్యప్ప

# అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్

ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి





**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 28:( సీకే న్యూస్ )** కేశంపేట మండలం లింగంధన గ్రామంలో గుబ్బ సుదర్శన్ గుప్త గురు స్వామి నివాసంలో నిర్వహించిన నారికేల పడిపూజ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని అన్నారు.ఈసందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తి పెంపొందించుకోవాలని దైవం పట్ల భక్తి ఉన్నవారికి ప్రజల పట్ల ప్రేమ,క్రమశిక్షణ కూడా అలవడుతోందని తెలిపారు. అయ్యప్ప స్వామి పడి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.ఈకా ర్యక్రమంలో పూజారులు అన్వేష్ గురు స్వామి, వెంకటేశ్వర శర్మ,సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్,ఎంపీటీసీ యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వర్కల లక్ష్మీనారాయణ గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీ ధర్ రెడ్డి,నాయకులు జమాల్ ఖాన్,శేఖర్ పంతులు,వెంకట్,బాల్ రాజ్ గౌడ్,రాంరెడ్డి,నర్సింలు,శ్రీనివాస్ గౌడ్,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన కార్యక్రమం కొనసాగాలి

ప్రజాపాలన కార్యక్రమ పరిశీలనలో అధికారులతో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి



**సికే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయ హస్తం పథకం ద్వారా 6 గ్యారంటీలను అమలు చేసే ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణబి కార్యక్రమాన్ని చేపట్టింది. ఈరోజు మేడ్చల్ మండలం మునీరాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ కార్యక్రమాన్ని బిమేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణారెడ్డి , తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధికార ప్రతినిధి గరిశల సురేందర్ ముదిరాజ్ మరియు మండల కాంగ్రెస్ నాయకులతో మరియు కీసర ఆర్డీవో, మేడ్చల్ మండల తహసిల్దార్ మరియు గ్రామ సర్పంచ్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందని, దగాపడ్డ తెలంగాణ ప్రజలను అందుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకందరికీ 6 గ్యారెంటీలను అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల మైనారిటీ అధ్యక్షులు పాషా, రాయిలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆంథోనీ, రఘు రామ్ రెడ్డి, బిక్షపతి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్న లింగారెడ్డి గూడ గ్రామ ప్రజలు

ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 28:( సీకే న్యూస్ )**

కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రంగంపల్లి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. మరియు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి,ఫరూక్ నగర్ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు రంగంపల్లి రమేష్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ వట్టెల మల్లేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ ,ఎండీ పకీర్ భాష , చీపిరి గణేష్ యాదవ్,గోదా రమేష్ యాదవ్,రంగంపల్లి శ్రీధర్ గౌడ్, పయల హరికృష్ణ యాదవ్, రంగంపల్లి శేఖర్ గౌడ్, రంగంపల్లి వెంకటేష్ గౌడ్.బాలానగర్ ధనంజయ గౌడ్,బి.సురేష్ గౌడ్,%౦ు%.యాసీన్,రవి గౌడ్, గణేష్,వజీర్,నప్పరి నరసింహ, బస్తాపురం యాదయ్య,ఎండి హకీమ్, రఘు,కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..



# చీకటి వ్యాపారాలకు చెక్ పెట్టే దిశగా నేటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

"ఇసుక సొసైటీలలో అన్యాయం జరిగితే సహించేదే లేదు"

"ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ప్రయత్నం చేస్తే, గంటలోనే సస్పెండ్"

"TSMDC వ్యవస్థకు సీరియస్ వార్నింగ్, అంత రూల్ టు రూల్"

"ఆ పని చేయండి మహా ప్రేబో వచ్చేది ఉండదు.! ఇచ్చేది ఉండదు.! అన్నట్టుగా రైసింగ్ కాంట్రాక్టర్ల మాట తీరు"

**"ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్"**ముడుపు కట్టేది గిరిజనుడి పేరు, మూటలు దండుకునేది గిరిజనేతరులు.గిరిజనుల పేరుతో తీసుకువచ్చిన ఇసుక సొసైటీ పత్రాలను రేసింగ్ కాంట్రాక్టర్లకు అమ్ముతున్నారని, అమాయకులైన ఆదివాసులకు లేనిపోని భోగాలతో. ధనపేక్ష చూపించి అన్న తమ్ముళ్ల కలిసి ఉండే ఊర్లను రెండు వర్గాలుగా విభజించే ప్రక్రియలో ఇసుక గ్రామ సభలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని. గిరిజన గూడాలలో పలు ఆరోపణలు వెల్లి వెతుకుతున్నారు సరేనా విద్యా వైద్యం లేక అభివృద్ధికి ఆమడ దూరంలో బ్రతుకుతున్న ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతాల లో ఇక రోడ్ల దుస్థితిని పట్టించుకునే ప్రభుత్వాలు కూడా ఉంటాయా..? అధిక బకెట్ కి 2000 వేల రూపాయలు వసూళ్లు చేస్తూ రహదారుల నాశనానికి కారణమవుతున్న ఇసుక సొసైటీలపై కాంగ్రెస్ ప్రభుత్వ ఉక్కు పాదం తప్పనిసరి అని తెలంగాణ ప్రజల భావన, ఇసుక సొసైటీలు నడుస్తున్న ప్రాంతాలలో రహదారులు పాడవడానికి ముఖ్య కారణం అధిక లోడైనని. ఆర్%డ%బి అధికారుల మాటలను దృష్టిలో పెట్టుకున్న పొంగిలేటి, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రత్యేక రాష్ట్రంగా విభజించక ముందు ఎన్నో అమూల్యమైన వనరులు ఉన్న నా బంగారు తెలంగాణలో దొంగలు పడ్డారని, ఇరు రాష్ట్రాలను సమానంగా పాలించాల్సిన పాలక ప్రభుత్వం. కులం పేరుతో, మతం పేరుతో, ఏకపక్ష పాలన చేస్తుందని, ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన నా తెలంగాణ నాయకులు. ప్రత్యేక రాష్ట్రంగా, ఏర్పడిన తర్వాత నా బంగారు తెలంగాణకు ఆర్థికంగా అండగా ఉన్న వనరులను ఖాళీ చేసే పనిలో బిజీ అయిపోయారు. నా తెలంగాణ నాయకులు. అప్పుడు తెలంగాణ సంపదను మొత్తం దోచుకోని దాచుకొని దేశాలు దాటిస్తున్నారని ఆరోపించిన గొంతులు, ప్రత్యేక రాష్ట్రం వచ్చాక ఎందుకు ప్రశ్నించే గొంతులు మూగపోయాయి. అప్పుడు వాడు చేసింది, చోరీ అయితే" ఇప్పుడు వీళ్ళు చేసే దానికి ఏ పేరు పెట్టాలి, అని సందేహంలో పడిపోయారు నా తెలంగాణ ప్రజలు. పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను ఎరిగిన మనిషి యువ నాయకుడు రేవంత్ రెడ్డి ఒక జర్నలిస్టుగా నిజాలను తెరకెక్కించేందుకు నిర్భయంగా



పనిచేసిన రేవంత్ రెడ్డి నాడు తెలంగాణ పాలకుడుగా రావడం అనేది నిజంగా తెలంగాణ ప్రజలు అదృష్టం గా భావించాలి అంటూ ఇప్పటికే ఆయా ప్రాంతాలలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల చెవులు గుసగుసలాడుతున్నాయి. ఏదేమైనప్పటికీ తెలంగాణ సంపదను కాపాడుతారు, మరల తెలంగాణ ఆర్థిక బడ్జెట్ను పెంచుతారు అనే విధంగా నేడు తెలంగాణలో కాంగ్రెస్ పాలకుల ప్రస్తుత తీరు.

# ఆత్మకూరు మండలంలో కేంద్ర ప్రభుత్వ భారత సంకల్పం వికసిత యాత్ర



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండలం మానిక్యనిలయ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధి గ్రామాలు పారుపల్లి, సర్వేపల్లి , సారగండ్లగూడెం మరియు సమీప గ్రామాలు పాలడుగు , రాగిబావి, ముసిపట్ల లలో ఇండేన్ గ్యాస్ సేల్స్ ఆఫీసర్ దిలీప్ నాయక్ పిలుపు మేరకు ఆత్మకూరు ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ దుశ్యంత్ రాజు పాల్గొని కేంద్ర ప్రభుత్వ ఉజ్వల గ్యాస్ పథకం గురించి ప్రచారం చేసారు వీరు పేదలను వంటి గ్యాస్ లేనివారు అర్జీ చేసుకోవచ్చని తెలిపారు.

ఈ ప్రచారంలో వైద్య సిబ్బంది, బ్యాంకు మేనేజర్లు వారి వారి పథకాలు ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి రాజేంద్ర ప్రసాద్, మాజి జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, గ్యాస్ మేనేజర్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

# రహస్యంగా ఆధార్ కార్డులు.

- ఆధార్ సెంటర్ ఒకచోట, సేవలు మరోచోట.
- మండలానికి సంబంధం లేని వ్యక్తులు, చంద్రుగూడెం ఏం చేస్తున్నారు?
- ఆధార్ దరఖాస్తు,అధికారుల సంతకాలు లేకుండా పనులు
- ఆధార్ కార్డు తీస్తే 200
- అయోమయంలో ప్రజలు
- ఇంకా తెరవని ఆధార్ సెంటర్



**గూడూరు మహబూబాబాద్ సీకే న్యూస్ ప్రతినిధి:**ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా ఆధార్ కార్డులు తప్పనిసరి అంటూ వార్త రావడంతో ఇదే అదును చూసుకొని మండలానికి సంబంధం లేని వ్యక్తులు గూడూరు మండలానికి చేరుకొని రహస్యంగా చంద్రుగూడెంలో ఆధార్ కార్డులు తీస్తున్నారు. గూడూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఆధార్ సెంటర్ ఇంతవరకు తీయకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గూడూరు మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఉన్న కూడా వేరే వ్యక్తులు గూడూరు మండలానికి చేరుకొని ప్రజలకు కావలసిన ఆధార్ కార్డు ఇప్పిస్తానని కంప్యూటర్లతో సహా మండలానికి చేరుకొని ఒకచోట ఏర్పాటు చేసుకొని వారికి ఆశ్రయం ఎవరిచ్చారు? ఆధార్ కార్డు ఫోటో తీస్తామని ప్రజలను నమ్మబలికి వారి దగ్గర నుండి 200 రూపాయలు వసూలు చేయడం జరిగింది. 200 రూపాయలు వసూలు చేసినా కూడా ప్రజలు వారి పని కోసమే ఆలోచిస్తున్నారు! తప్ప ఎలాంటి ప్రభుత్వం జారీ చేసిన ఆధార్ దరఖాస్తు గెజిటెడ్ సంతకాలు ఏవి లేకుండా తీయడం గమనార్హం. ప్రజలకు కావాల్సిన పనులు అయిపోగానే మాకు ఆధార్ కార్డు వస్తదని ఆలోచనలో పడి పనులు చేయించుకుంటున్నారు. ఒక మండలానికి వేరే వ్యక్తులు చేరుకొని ఆధార్ సెంటర్ ఉన్న కూడా ఆధార్ ఫొటోస్ తీస్తామని చెప్పి ధైర్యంగా ఒక చోట ఏర్పాటు చేసుకొని రావడం ఇతరుల సలహాలు సూచనలు ఉన్నాయని అనుకోవచ్చా! లేవని అనుకోవచ్చా? అని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాల కొరకు ఆధార్ కార్డు తప్పనిసరి కాబట్టి వేరే ఏ ఆలోచన చేయకుండా ఆధార్ కార్డు మీదనే ప్రజల ఆలోచన ఉన్నదని భావించి వ్యక్తులు ఇలా దుర్బుద్ధితో ప్రజల సొమ్మును కాజేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు కన్ను తెరిచి ఇలాంటివి జరగకుండా చూడాలని చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

**ఈ సంఘటనపై ఎంక్వయిరీ వేస్తాం: ఎమ్మార్వో అశోక్.**

ప్రజల సొమ్మును కాజేయడానికి గూడూరు మండల కేంద్రంలో అదును చూసుకొని ఆధార్ కార్డులు తీస్తామని ప్రజలను నమ్మించి వారి దగ్గర 200 రూపాయలు వసూలు చేసినందుకు వారిని వారికి ఆశ్రయించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో అశోక్ కుమార్ తెలిపారు. ఇకపై ఆధార్ దరఖాస్తు, అధికారుల సంతకాలు ఉండాలని తాసిల్దార్ కార్యాలయంలోని ఆధార్ సెంటర్ లోనే ఆధార్ కార్డులు తీసుకోవాలని చేర్పులు, మార్పులు ఆధార్ సెంటర్ లోనే చేయబడతాయని ఎవరైనా వేరే వ్యక్తులు వస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలని తాహసిల్దార్ అశోక్ కుమార్ అన్నారు.

# కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం.



**డోర్నకల్ డిసెంబర్ 28 సీకే న్యూస్ ప్రతినిధి:**డోర్నకల్ మండలం కన్నెగుండ్ల గ్రామపంచాయతీ పరిధిలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా వేడుకలు నిర్వహించి అనంతరం జెండాఆవిష్కరించుకొని మిఠాయి పంచారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంపత్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెంకన్న,గడ్డం నాగరాజు, గడ్డం రవి, నాగేష్, జానయ్య గ్రామ యూత్, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సోమేశ్వరుడి హుండీ ఆదాయం రూ.24,79,478



**సీకే న్యూస్ ప్రతినిధి:** పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన స్వయంభూ శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.24,79,478 వచ్చినట్లు ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. 2023 ఆగస్టు 11 నుంచి 2023 డిసెంబర్ 28 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలు, 140 రోజుల ఆదాయాన్ని గురువారం ఆలయం కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్పెక్టర్ బి సుమతి పర్యవేక్ష ణలో లెక్కించారు. అమెరికా కరెన్సీ నోట్లు 40 (325 డాలర్లు) వచ్చిన్నట్లు ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపులో అర్చకులు సిబ్బంది,మహబూబాద్ చెందిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

